

## నకిలీ బంగారం అమ్మిన వ్యక్తిపై కేసు

4

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం । 29 । సెప్టెంబరు । 2025 । పేజీలు 5



# పర్యాటకుల సందడి

## నిండుకుండలా పోచారం ప్రాజెక్టు

నాగిరెడ్డిపేట్, ద సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి): పోచారం ప్రాజెక్ట్ నిండు కుండల నిండి ప్రవహిస్తుండడంతో ఆదివారం పర్యాటకుల తాకిడి నెలకొంది .సెలవు దినాలు కావడంతో కామారెడ్డి,మెదక్ జిల్లా సరిహద్దులో ఉన్న ప్రాజెక్టు అందాలను తిలకిం చేందుకు జిల్లానుండే కాకుండా మెదక్,హైదరాబాద్ తో పాటు,జాతీయ రహదారిని ఆనుకొని ఉండడంతో ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు ఆహ్లాదం కోసం కాసేపు ఆగుతుండంతో పర్యాటకులు సందడిని నెలకొంది.ఇటీవల ప్రాజెక్ట్ వద్ద ఓవ్యక్తి నీటమునిగి చనిపోవడంతో ప్రాజెక్ట్ వద్దకు పర్యాటకులకు అనుమతిలేదని ఎవరు రావద్దని పోలీసులు ప్రమాద హెచ్చరికలను జారీచేసిన వాటిని బేఖాతరు చేసి పర్యాటకులు సందర్శించారు.



## రేణుకా దేవి అమ్మవారు లక్ష్మీదేవిగా దర్శనం

2



## తంగేడు, గునుగు పూలు కనుమరుగు

5

## మేడిపల్లి లో చిరుత దాడితో గొర్రె బలి

### భయాందోళనలో పరిసరాల గ్రామ ప్రజలు

గాంధారి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామ శివారులో ఆదివారం ఉదయం ఘోర ఘటన చోటుచేసుకుంది. స్థానిక రైతు కుర్మా సంతోష్‌కు చెందిన గొర్రెల మందపై చిరుతపులి దాడి చేసింది. ఈ దాడిలో ఒక గొర్రె మృతి చెందింది. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్థులు వెంటనే అక్కడికి చేరుకుని, అటవీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎండీ అక్బర్, జి.సాయిలు, మల్లేష్ తదితరులు అక్కడ పాల్గొన్నారు. చిరుత పులి గ్రామ పరిసరాల్లో తిరుగుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మహాచండి దేవిగా అమ్మవారు

సదాశివనగర్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)



సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామ%శీ%లో దేవి శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారిని మహాచండీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల ధారణ స్వాములు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. సాయంత్రం మండపం వద్ద పెద్దఎత్తున యువతి, యువకులు దాండియా, కోలాలు ఆడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు

## సీనియర్ పాత్రికేయులు రాజేందర్ నాథ్ సేవలు అభినందనీయం

### లి మాజీ జడ్పీటిసిల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఎన్ యు జే (ఇండియా )ఉపాధ్యక్షులు వి. రాజేందర్ నాథ్ 41ఏళ్ళు పాత్రికేయ వృత్తితో పాటు జర్నలిస్ట్ సంఘం ప్రతినిధిగా జాతీయ స్థాయికి ఎదిగి సేవలు అందించడం అభినందనీయమని జడ్పీటీసీల తెలంగాణ రాష్ట్ర ఫోరమ్ మాజీ ప్రధాన కార్యదర్శి, నాగిరెడ్డిపేట మండల బి ఆర్ ఎస్ నేత మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం సీనియర్ పాత్రికేయుడు రాజేందర్ నాథ్ అందిస్తున్న సేవలకు ప్రముఖులతో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి చేరుకోవడం ఆయన నీతి నిజాయితీకి నిదర్శన%శీ% అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై యిప్పటికి 3 సార్లు గవర్నర్ లను, కేంద్రమంత్రికి కలిసి వినతులు ఇచ్చారన్నారు. అనంతరం ఎల్లారెడ్డి ఎస్ టీ ఓ పరిధిలోని పెన్షనర్స్ ఫోరమ్ అసోసియేటెడ్ అధ్యక్షుడు గడ్డం బాల్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో నక్సలైట్లు పోలీసులను, అటవీ శాఖ సిబ్బందిని కిడ్నాప్ చేసిన సమయంలో నక్సలైట్లతో ప్రభుత్వం చర్చలకు పంపిన టీం లో సభ్యునిగా ఉండి ప్రశంసలు పొందా రన్నారు. ఉగాది పురస్కారాల్లో రాష్ట్ర స్థాయిలో తమిళనాడు గవర్నర్ గా రోషయ్య వున్నా సమయంలో ఆ యన చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్నరన్నారు. కేంద్ర ప్రభుత్వ దేశ స్థాయిలో తమిళనాడు, కర్ణాటక అణువిద్యుత్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కి ఎంపికైన వారిలో ఒకరని అన్నారు. ఇటీవల తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన విషయాన్ని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నామ శ్రీనివాస్ రావు, ప్రముఖ వ్యాపారాలు పద్మ చంద్ర శేఖర్, బాల్ రాజ్ తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నామశ్రీనివాస్, మాజీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాల్ రెడ్డి, వ్యాపారులు బాలరాజ్, పద్మ శేఖర్ వున్నారు.





## లక్ష్మీదేవిగా దర్శనం

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్ లో గల రేణుక మాత ఆలయంలో ఏడవ రోజు శ్రీ రేణుకా దేవి లక్ష్మీదేవి గా భక్తులకు దర్శనమిచ్చరూ. ఆదివారం రోజున భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ అర్చన లో పాల్గొన్నారు. కుంకుమ అర్చన అనంతరము రేణుక మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో గౌడ మహిళలు బతుకమ్మ ఆడుతూ అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు గోపి గౌడ్, ఉపాధ్యక్షుడు రెడ్డిపేట వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అబ్బ గోని రమేష్ గౌడ్, సహాయ కార్యదర్శి తులసి రామ్ గౌడ్, కోశాధికారి బొంపల్లి ప్రవీణ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు సాయి చరణ్ గౌడ్, బొంపల్లి మహేష్ గౌడ్, కళాలి ప్రవీణ్ గౌడ్, పెరుమండ్ల అనిల్ గౌడ్, మోతే చింటూ, రెడ్డి పేట రామచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశాన్నంటిన పూల ధరలు.

### -మచ్చుకైనా కానరాని గునుగు, తంగేడు

బిక్కనూరు, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)
బిక్కనూరు పట్టణంలో రేపు జరగబోయే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, ఆదివారపు వారాంతపు సంతలో పూల ధరలకు రెక్కలు వచ్చాయి. ముఖ్యంగా బతుకమ్మలో వాడే తంగేడు, గునుగు పూలు ఎక్కడ కూడా క కానారాలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తంగేడు, గునుగు పూలకు నష్టం వాటిల్లింది. దానికి తోడు గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా పండగ ఎలా జరుగుతుందో అని ప్రజలు నిరుఉత్సాహంగా ఉన్నారు.





## లేండి వాగుకు వరద నీరు..

### పెద్ద టాక్లి సిర్పూర్ గ్రామానికి నిలిచిపోయిన రాకపోకలు

మద్నూర్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి
డోంగ్లి తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున లేండినది మరియు నిజాంసాగర్ కెనాల్ ప్రాజెక్టు భారీగా నీరు వదిలినందున నీరు చిన్న టాక్లి నుండి పెద్ద టాకి వెళ్లే లోతట్టు ప్రాంతంలో నీరు భారీగా ప్రవహిస్తున్నందున రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడం జరిగింది. రాకపోకల విషయంలో ప్రజలకు తగు సూచనలు చేస్తూ నీటి ప్రవాహాన్ని పర్యవేక్షించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా మరియు లింబూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



రామారెడ్డి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండలం గిద్ద గ్రామానికి చెందిన పాత సరస్వతి భర్త శివరాజం లకి సీఎం రిలీఫ్ ఫండ్ 35 వేల చెక్కును మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన ఉండి మా కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు

## భగత్ సింగ్ జయంతి

రామారెడ్డి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)
భగత్ సింగ్ 118 జయంతి సందర్భంగా రెయిన్బో యూత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ తంకరి రవి, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు బండి పోచయ్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బండి నరసింహులు, అలాగే సుతారి సత్యం,గాజుల రాజశేఖర్, రెయిన్బో యూత్ మెంబర్లు అలాగే గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పూలను పూజించే పండుగ బతుకమ్మ

### నేడే సద్దుల బతుకమ్మ పండు గ విశిష్టత

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి ): బతుకమ్మ పండుగ తెలంగా ణకే పరిమితమైన ప్రకృతి పండుగ.ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి 9 రోజులు జరుపుకుంటారు.తెలంగాణ ఉద్యమంలో దీని ప్రాధాన్యత పెరిగి రాష్ట్ర పండుగగా జరుపు కుంటున్నాం పువ్వులనే పూ జించే విధానం ఈ పండుగ విశిష్టత.గత వెయ్యి సంత్సరా ల నుండి బతుకమ్మ ను గౌరిగా పూజిస్తున్నారు తెలంగాణ ప్రజలు.వర్షాకాలం చివరలో శీ త కాలం ప్రారంభలో వస్తుంది దసరా కు ఒక్కటి రెండు రోజు ల తేడాలో వస్తుంది.తెలంగాణ ఉద్యమంలో ఒక ఉత్తేజం కల్గిం చి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించింది.నేడు విదేశాల్లో సైతం ఆడుతున్నారు విమల అక్క వామపక్ష భావజాల0 ఉన్నవారు బడుగుల బతుక మ్మ ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఒక్కప్పుడు రెడ్డిల బతుకమ్మ, కాపుల బతుకమ్మ ,కుర్మోళ్ల బతుకమ్మ అంటూ కులాల వారిగా ఉండేవి. కొన్ని కులాలు వారు ఎస్.సి ఎస్.టిలుఆడేవా రు కాదు.నేటి ఉద్యమ ఫలితం గా వారి వారి అస్తిత్వపు గీటు రాయిగా మరి బతుకమ్మ అం దరి పండుగ అయింది ఈ పండుగకు రెండు కథలు ప్రాచు ర్యం లో ఉన్నాయి. బట్టు రాజు చోళ దేశాన్ని పారిపాలించే వా రు అందులో ధర్మంతో కూడిన వాడు.ఒకయుద్ధంలోఅన్నికోల్పో యి భార్య సత్యవతి తో అడవులకువెళ్లినడు.మహాలక్ష్మిని తపస్సుతో మెప్పించె ను.అప్పుడు సాక్షిత్కరించిన లక్షిమి నీకు ఏమి వరం కావా లని కోరింది.నీవే నా గర్భం లో జనించాలని కోరగాసమ్మతించి తదస్తూ అని



ఆరోగ్యం గా బతుకమ్మ అని దివించింది. బతుకు మ్మ గా పిలుచుకొని తిరిగి వారి రాజ్యాన్ని పొంది ఆనందంగా జీవించారు క్రీస్తు శకం 997 వేములవాడ చాళుక్యులు పారిపాలించే వారు. వారు వేములవాడ రాజరాజేశ్వరుణ్ణి బాగా ఆరా ధించే వారు ఆపదలో ఉన్న ప్పుడు వారు రాజేశ్వరి మాత ను ప్రార్థించే వారు . తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బతుకమ్మచీరలపంపిణీ,తెలంగాణ జాగృతి ద్వారా కవిత అద్వర్యం లో విశ్వవ్యాప్తితం అయ్యింది. పెళ్లి అయిన ఆడపిల్లలను ఇంటికి అతితులుగా పిలుచుకొని చీర సారె పెడతారు.ఒక అస్తిత్వ ప్రతికై ప్రకృతి ఎన్నో ఇచ్చింది తిరిగి దానికే ఇవ్వాలి అనే స్పృహను బతుకమ్మతెలుపుతుంది.బతుకు నేర్పేఅమ్మబతుకమ్మ.రేపటి తారనికి జాగ్రత్తగా నేర్పుదాం ఆరోగ్య, ఐశ్వర్య,ఉద్యమ, సంస్కృతి నేపథ్య0 గల బతు కమ్మ సాంఘికఅసమానతలకు దూరంగా సమాజాన్ని ఏకత్వా నికి తెచ్చింది అనేదానిలో సందేహం లేదు.



## ఆర్డీవో ప్రత్యేక పూజలు

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగేశ్వరా ఆలయాన్ని ఆదివారం ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంజీరా నది ఒడ్డున వెలసిన ఈ మహిమాన్విత పుణ్యక్షేత్రం కుటుంబ సమేతంగా సందర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇంత మహిమగల దేవాలయం ప్రాచర్యంలోకి వచ్చి భక్తులందరికీ అందుబాటులోకి వస్తే చాలా బాగుంటుందని ఆలయంలో సూర్యకాంతి పడే అద్భుత దృశ్యాన్ని ఆయన వీక్షించి అప్పటి అద్భుత నిర్మాణ సౌశీల్యాన్ని కొనియాడారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆర్డీవోకు సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు,సభ్యులు సంజీవులు,మునిగెపల్లి సంగయ్య,దివిటికిష్టయ్య,వేముల సంగయ్య,మాటూర్ గోపాల్,వడ్ల రాజశేఖర్,శ్రీధర్ రెడ్డి, కమ్మరి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు

### మాచారెడ్డి బీసీ సంక్షేమ సంఘం మండల కన్వీనర్



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) ప్రభుత్వం కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీసీ సంక్షేమ సంఘం మాచారెడ్డి మండల కన్వీనర్ రావుల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా ఈ రిజర్వేషన్ అమలు చేసేందుకు కృషి చేస్తున్న, చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రెడ్డి జాగృతి సంఘం నుండి బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ పై కేసు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓసి లు అడగకుండానే ప్రభుత్వం వారికి ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్ కల్పించిందని దానిపై ఆ సమయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఏ ఒక్కరు కూడా ఆ రిజర్వేషన్ను వ్యతిరేకించలేదన్నారు. ఓసీలలో సైతం బీదవారు ఉన్నారని వారికి న్యాయం జరగాలనే విషయంపై ఊరుకున్నారన్నారు. నేడు ఆ ఓసిలు జనాభాలో 5.5 శాతం ఉంటే వారికి 10 శాతం ప్రభుత్వం రిజర్వేషన్ ప్రకటించడానికి కోర్టు సైతం తప్పు పట్టలేదని నేడు బీసీలకు జనాభా ప్రతిపాదికనే 42 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తే వీరు కేసు వేయడం కోర్టు తప్పు పట్టడం అధికారం అగ్రవర్ణాల చేతుల్లో ఉండడం వల్లనే ఇది సాధ్యమవుతుందని ఇకనుండి అలాంటి దాన్ని సాగనివ్వమని ఇతర సామాజిక వర్గాలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. బీసీలు అత్యధికంగా సీట్లు గెలుపొంది అధికారంలోకి వస్తే తమ ఆటలు సాగవని నేపంతో రెడ్డి జాగృతి తో 42 శాతం రిజర్వేషన్ పై కేసు వేయించారని ఇప్పటికైనా వారు ఆ కేసును వాపస్ తీసుకుని తమ రిజర్వేషన్ అమలయ్యేలా సహకరించాలన్నారు. ఓసీలు కేసు వేయడం సమంజసం కాదనీ, బీసీలు తిరగ భడితే మీరు తట్టుకోలేరన్నారు. తస్మాత్ జాగ్రత్త మాకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ కు గవర్నమెంట్ జీవో 9 ప్రకారం కేటాయించినదానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.

## గుంతల మయం ఈ రోడ్డు

భిక్కనూరు,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలంలో గల రామేశ్వర్ పల్లి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలతో అధ్వానంగా గుంతల మయంగా తయారయింది .దీంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.అనేకసార్లు అదుపుతప్పి పడిపోవడంతో, గాయాలపాలు అవుతున్నారు.అదేవిధంగా తిప్పాపూర్, మోటాట్ పల్లి, ఆరేపల్లి గ్రామాల ప్రజలు బిక్కనూరుకి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో,వీరికి ఉన్న



సౌకర్యం ఆటోలు, ద్విచక్ర వాహనాలు మాత్రమే, గుంతల మయంగా ఉన్న ఈ రోడ్డు గుండా ఆటోలు వెళ్లలేక, గ్రామంలోని కూడళ్ల మధ్యలో నుండి ఆటోలు వెళ్లడం జరుగుతుంది.దీంతో గ్రామస్తులకు మరియు వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది.అందులో దసరా పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల ఏ మాత్రం ఏమరపాటుగా నడిపిన అదుపుతప్పి పడిపోవడం ఖాయం. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నీట మునిగిన పైర్ల పరిశీలన





నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి): ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి భారీ వరద నీరు రావడంతో నాగిరెడ్డిపేట్ మండలంలో మంజీరా నది ఉదృతంగా ప్రవహిస్తుండడంతో మంజీరా పరీవాహక ప్రాంతంలో వేల ఎకరాల పంటపొలాలు నీటమునిగి చెరువును తలపిస్తుండడంతో ఆదివారం తాండూర్,వెంకంపల్లి గ్రామంలోని నీట మునిగిన పంట పొలాలను ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆదివారం రాత్రి వరకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి 1 లక్ష 30 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి 1 లక్ష 40 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్న మండలంలో వరద నీరు తగ్గడం లేదని పంటలు పూర్తిగా నీటమునిగి చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి వరదనీరు వెళ్లే మార్గం రుద్రారం వద్ద ఇరుకుగా ఉందని దాంతో వరద నీరు నాగిరెడ్డిపేట్ పంట పొలాలకు రావడం జరుగుతుందని,వరదలు తగ్గాక వరద నివారణకు శాశ్వత చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.నాగిరెడ్డిపేట మండలంలో వరద పరిస్థితి ని జిల్లా కలెక్టర్,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమాచారం అందించినట్టు ఆర్డీవో తెలిపారు. పంట నష్టం పై పూర్తి నివేదికను ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు.మంజీరా నది ద్వారా వరద నీరు పెరుగుతుండడంతో బంజారా వద్ద జాతీయ రహదారి పై నీరు వచ్చిచేరే అవకాశం ఉండడంతో సందర్శించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా భద్రత చర్యలు చేపట్టాలని ఎస్సై భార్గవ్ గౌడ్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు,నాయకులు పాల్గొన్నారు.



## షబ్బీర్ అలీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 28
బీబీపేట్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ %ం% మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ గారి అతిథి గృహంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసిన బీబీపేట మండల నాయకులను ఉద్దేశించి మహమ్మద్ షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ బిబిపేట మండల యేగ క్షేమల గురించి అడిగి తెలుసుకున్నారు కష్టపడి పని చేస్తే రేపటి రోజు మంచి గుర్తింపు ఉంటుందని పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని సూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు ఇలియాస్,చంద్ర గౌడ్, అంకన్నగారి నాగరాజ్ గౌడ్,మహమ్మద్ అసిఫ్ తిరుపతిరెడ్డి పాల్గొనడం జరిగింది

## రాజంపేటలో మహిళ ఆత్మహత్య

రాజంపేట సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది.



కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం%--% తొడుగుల సిద్ధవ్వ (49) గత రెండు నెలలుగా హైదరాబాదులో బంధువుల ఇంట్లో ఉండి, శనివారం సాయంత్రం స్వగ్రామమైన రాజంపేటకు తిరిగి వచ్చారు. రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రపోయారు. అయితే తెల్లవారుజామున ఇంట్లోనే దూలంకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించారు. సుమారు ఆరు నెలల క్రితం భర్త మృతి చెందడంతో మానసిక వేదనలో ఉన్న సిద్ధవ్వ, జీవితంపై విరక్తి చెంది ఈ ఘటనకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఈ విషయంలో మృతురాలి అన్న దార ముత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని స్థానిక పోలీసులు వెల్లడించారు.

## ఇన్విటేషన్ టోర్నమెంట్ లో కమ్మర్ పల్లి జట్టుకు ప్రథ మ బహుమతి



కమ్మర్ పల్లి సెప్టెంబర్ 28,ప్రజా జ్యోతి.
కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ లో శనివారం రోజున జరిగిన మూడు జిల్లాల ఇన్విటేషన్ టోర్నమెంట్ లో మొదటి స్థానం ను కమ్మర్ పల్లి జట్టు కైవసం చేసుకొంది. 8000ప్రైజ్ మనీ గెల్చుకున్నారు, ఈ జట్టు లో మహేష్, భూమేష్, విల్సన్, ప్రణీత్, అరుణ్, సతీష్,శేషు, కోచ్ గా చైతన్య వ్య వహరించారు వీరిని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంకేట్ రవి అభినందించడం జరిగింది

# నకిలీ బంగారం అమ్మిన వ్యక్తిపై కేసు







నాగిరెడ్డిపెట్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి):
మండలంలోని గోపాల్ పెట్ గ్రామానికి చెందిన మొగల్ బాబు అనే వ్యక్తికి నకిలీ బంగారం విక్రయించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మొగల్ బాబు గ్రానైట్ కటింగ్ పనులు చేస్తూండేవాడనని,ఒక సంవత్సరం క్రితం మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో పనులు చేస్తుండగా గ్రామానికి చెందిన కూతాడి నర్సింలు తో స్నేహం ఏర్పడిందని,దింతో బంగారం రేట్లు అమాంతంగా పెరుగుతున్నాయి,బంగారంలో పెట్టుబడి చేస్తే బాగుంటదని చెప్పడంతో నర్సింలు ఆరు నెలల క్రితం నా ఇంట్లో గోతులు తియ్యగా ఒక బంగారం బిస్కెట్ దొరికిందని,దాని బరువు 223 గ్రాములు వరకు ఉంటుందని తెలిపాడు. ఆ బంగారంను తక్కువ ధరకే ఇస్తానని నమ్మబలికాడు. కావాలంటే వచ్చి దాన్ని చెక్ చేసుకోవచ్చు అని తెలిపారు.దీంతో తన వద్ద ఉన్న బంగారంను రూ. 3 లక్షలకు అమ్ముతానని నర్సింలు తెలిపాడు.దింతో నమ్మిన మొగల్ బాబు డబ్బులను ఇచ్చి , బంగారం తీసుకువచ్చాడు. అనంతరం కొద్దీ రోజుల తర్వాత ఆ బంగారాన్ని మొగల్ బాబు పరీక్షించగా నకిలీదని తేలింది. దీంతో తనని నమ్మించి మోసం చేసిన నర్సింలును పలుమార్లు సంప్రదించగా సమాధానం ఇవ్వకపోవడంతో, అతని ఇంటికి వెళ్లగ ఎట్టకేలకు రూ. 1 లక్ష 40వేల రూపాయలు ఇచ్చి మిగిలిన రూ. 1 లక్ష 60వేలకు చెక్కు ఇచ్చాడు,ఆచెక్కును బ్యాంకులో వేయగా తీరా అది బౌన్స్ అవ్వడంతో కొద్దిరోజులు వేచి చుసిన నర్సింలు డబ్బులు ఇవ్వకపోవడంతో మొగల్ బాబు ఫిర్యాదు చేశాడు.దింతో నకిలీ బంగారం స్వాధీనం చేసుకొని నర్సింలుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రేణుకా ఎల్లమ్మ దేవి మాత మందిర పునర్నిర్మాణానికి కృషి



**. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**

ఇందల్వాయి, సెప్టెంబర్, 28( ప్రజా జ్యోతి)
ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మాన్ పల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి దేవాలయం గత 60 సంవత్సరాల క్రితం నిర్మించింది కావడంతో శిథిలవస్తా పరిస్థితుల్లో ఉన్నందున స్థానిక నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మాత మందిరం వద్దకు చేరుకొని పునర్నిర్మాణానికి పూజలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా, ఎమ్మెల్యే నిధుల నుండి గుడి పునర్నిర్మాణానికి నిధులు దశలవారీగా మంజూరు చేసేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గుడి ముందర ఉన్న కాల్వను సిసి ద్వారా మరమ్మత్తులు చేయాలని కోరగా సీడిపి పండు నుండి లేదా,ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి కానీ నిధులు మంజూరు చేసి అట్టి కాల్వపనులను సీసీతో పూర్తి చేయించేలా కృషి చేస్తానని తెలిపారు.గౌడ కులస్తులు ఐక్యమైత్యంతో గుడి పునర్నిర్మాణం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మాత వద్ద వారం వారంలో రెండు మూడు రోజులు పండగ వాతావరణం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఎల్లమ్మ తల్లికి పండగలు నిర్వహించడంతో భక్తుల రద్దీ క్రమం క్రమం పెరుగుతూ వస్తుందని తెలిపారు. దీంతో భక్తులు ఎల్లమ్మ దేవి వద్ద పండగను జరుపుకోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఎమ్మెల్యేకు వివరించారు.దీంతో గౌడ నాయకులను,కులాస్తులను మహిళలను అభినందించారు. గుడి శిథిలవస్థకు చేరుకోవడం భక్తులకు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా మారడంతో గౌడ సంఘం నాయకులు కులాస్తులు మహిళలు ఏకమై శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మాత మందిరాన్ని పునర్నిర్మాణం చేయాలని పట్టుదలతో మహిళలు ప్రతినెల పది పది రూపాయల చొప్పున పోగుచేసి ఆలయ పునర్నిర్మానాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఆలయ నిర్మాణం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ చింతల కిషన్,మాజీ ఎంపీపీ ఉమ్మడి గోపి,లక్ష్మి, తిర్మాన్ పల్లి గౌడ సంఘం అధ్యక్షులు రాజనర్సగౌడ్. పడాల శంకర్ గౌడ్. ఏజీ గౌడ్. శ్రీనివాస్ గౌడ్. ఏ పెద్ద గంగ గౌడ్ . చిన్న గంగా గౌడ్. లింగా గౌడ్. నారా గౌడ్. అంజా గౌడ్. నరేష్ గౌడ్. ఎస్ ప్రవీణ్ గౌడ్. జంగిలి లక్ష్మి. మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగదంబ అమ్మవారికి ముక్కుపుడక వితరణ



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 28 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి దంపతులు ఆదివారం రోజు డిచ్పల్లి మండలం సాంపల్లి తాండాలోని జగదంబ మాత, సేవాలాల్ మహారాజ్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో సాంపల్లి తండావాసులు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తే జగదంబ మాతకు ముక్కుపుడక, ఒడిబియ్యం సమర్పిస్తామని మొక్కుకోగా, ఆ మొక్కును ఎమ్మెల్యే దంపతులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాంపల్లి తండాకు కావాల్సిన నిధులు కేటాయిస్తానని, ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం దశలో ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రహరీగోడ, మహిళా సంఘాల భవనం, అంగన్వాడి భవనం నిర్మాణం కోసం కృషి చేస్తున్నానని హామీ ఇచ్చారు.మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, పంట రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. మంచిప రిజర్వాయర్ పాత డిజైన్ ప్రకారమే జీవో త్వరలో వస్తుందని తెలిపారు.బిజెపి, బిఆర్ఎస్ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శిస్తూ, స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42%, ఎస్టీలకు 10%, ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి వినోదిని రెడ్డి, మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కంచెటి గంగాధర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తంగేడు, గునుగు పూలు కనుమరుగు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 27 (ప్రజా జ్యోతి). ఒకప్పుడు తంగేడు, గునుగు పువ్వులతో పేరు ఇచ్చేది గుర్తొచ్చేది. కానీ ఇప్పుడు చేల్లల్లో, చిలకల్లో, విట్టల్లో తంగేడు, గునుగు, పూలు కరువై ఏ ఆడబిడ్డ చేతిలో చూసిన బంతి పువ్వులు, కాగిత పూల బతుకమ్మలే దర్శనమిస్తున్నాయి. మహిళలు ఏదో శాస్త్రానికి రెండు మూడు బొమ్మలు బతుకమ్మలో పేర్చి ఆ లోటును తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. కొందరికి అవి కూడా దొరకడం లేదు ఒకప్పుడు  గుట్టలపై పోతే ఎక్కడ చూసినా తంగేడు గునుగు పువ్వులే కనిపించేది. బతుకమ్మ పండుగ వచ్చిందంటే చేతిలో సంచి పట్టుకుని తంగేడు గునుగు పూలు తీసుకొచ్చేవారు. కానీ దశాబ్దన్నర కాలం గా లక్షలాది లక్షలాది ఎకరాల బీడు భూములు సాగులోకి రావడంతో గ్రైనేడ్ బండల కోసం గుట్టలను  కొల్లగొట్టడం సాగు భూములను చదును చేసి రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుస్తుండడంతో తంగేడు, గునుగు మొక్కలు ఎక్కడ చూద్దామని కనిపించడం లేదు. తెలంగాణ ఆస్తిత్వంలో తనకంటూ ప్రత్యేక స్థానం కలిగి.. రాష్ట్ర పువ్వుగా అధికారికంగా గుర్తు పొందిన తంగేడు పూలు కనుమరుగైపోతున్నాయి. దీంతో బతుకమ్మ పేర్చి ఎందుకు ఎక్కడైనా తంగేడు పూలు దొరికితే బంగారంలా కళ్ళకు అద్దుకొని అపురూపంగా తీసుకునే పరిస్థితి వచ్చింది.

### తంగేళ్లు కనుమరుగు

తెలంగాణలో ఎంతటి వర్ష బావ పరిస్థితులు ఎదురైనా. తక్కువ నీటితో జీవించే మొక్క తంగేడు వీడు భూముల్లో ఎక్కువగా తంగేడు మొక్కలే కనిపించేది గతంలో ఫస్ట్ సంపద ఎక్కువగా ఉన్నప్పుడు రైతులు వాటి నేత కోసం కొంత భూమిని వీడుగా వదిలేవారు అలాగే మక్కా జొన్న కంది పల్లి పెసర లాంటి పంటలు ఎక్కువగా సాగు చేసేవాళ్ళు వర్షాకాలం ఈ చీరల్లో చిలుకలు గులుగు విరివిగా పెరిగేది చిత్తర మాస నాటికి చలికాలంతో అలరించేవి కానీ కొన్నేళ్లుగా సాగునీటి లభ్యత పెరిగాక అన్నదాతలు ఆరుతడి పంటలు తగ్గించారు. వరి, పత్తి లాంటి పంటలను లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది 55 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగయినట్లు అంచనా. కొన్ని నీళ్లు గా ఇదే ట్రెండు కొనసాగుతున్నది. దీంతో ఆరుతడి పంటలు వీళ్ళతోపాటు తంగేళ్లు, గునుగు పూలు కనుమరుగైపోయాయి. పత్తి కూరగాయల తోటల్లో విచ్చలవిడిగా పురుగుల మందులు. కూలీల కొరతతో కలుపు నివారణ మందులు పిచికారి చేయడంతో గునుగు సీత జడ ఇతర గడ్డి జాతి పూలు కూడా అంతరించిపోతున్నాయి. రాష్ట్రంలో ప్రధాన పట్టణాలు మండలాలలో నాలుగైదు కిలోమీటర్ల వరకు వందలాది ఎకరాలలో గెలుస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లతోను తంగేడు పూలు కానరాకుండా పోతున్నాయి. గడచిన పదేళ్లలో సుమారు 18 లక్షల ఎకరాల భూములు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారాయని అంచనా. వెంచర్ల ఏర్పాటు కోసం వ్యవసాయ భూముల్లో ట్రాక్టర్ బ్లేడు వేసి చదును చేయడం ఈ భూముల్లోని తంగేళ్లను వేళ్ళతో సహా పెలికించి వేయడంతో మళ్లీ మొలవడం లేదు.

### మార్కెట్లో బతుకమ్మ పూలకు ఫుల్ డిమాండ్

తంగేడు గునుగు పూల కొరత తీవ్రంగా ఉండడంతో మార్కెట్లో ఈ పూలకు డిమాండ్ పెరిగింది అసలు తంగేడు బదులు అడవి తంగేడు పూల( ఈ చెట్టు ఆకు పూలు పెద్ద సైజులో ఉంటాయి) ను అమ్ముతున్నారు. బతుకమ్మలో ఒక వరసకు కూడా సరిపోనికట్ట తంగేడు గునుగు పువ్వులను 100 నుండి 200 వరకు విక్రయిస్తున్నారు. వీటితోపాటు సీత జడ (పట్టు కుచ్చులు) పువ్వులు కట్ల పువ్వు, టేకు పువ్వులు బీర పువ్వులు గులాబి పువ్వులు, చామంతులు కనకాంబరాలు గోరింక పూలు గన్నేరు పూలు అర కొరకగానే దొరుకుతున్నాయి. తోటల్లో సాగు చేసి పెంచడం వల్ల బంతిపూలు మాత్రమే విరివిగా లభిస్తున్నాయి వీటిని కిలోకి 100 నుండి 200 వరకు అమ్ముతున్నారు క్వాంటిటీ  ఎక్కువగా రావడంతో అందరి బతుకమ్మలు ఎల్లో ఆరెంజ్ కలర్ బంతిపూలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పైన చామంతి, సీత జడ, గొలుగు పూలు పెట్టి పేలిస్తున్నారు. మరికొన్నిండ్లు పోతే తంగేడు పూలు లేని బతుకమ్మను చేసుకోవస్తుందేమో అని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## చండీ దేవి మహా యజ్ఞం



రెంజల్, సెప్టెంబర్ 28 ( ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని చండి దేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి మహా చండీయాగ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో చండీ దేవి సహస్రనామ పఠనం జరిగింది. ఈ హోమ కార్యక్రమం లో గ్రామస్తులు, భక్తులు,పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సహం, భక్తి భావనతో మునిగారు. హోమంలో దేవి మాత, పూజ మంత్ర పఠనం ప్రత్యేక ఆరాధనలు జరిగాయి. భక్తులు సమిష్టిగా ప్రార్థిస్తూ చండీ దేవి రూపం ద్వారా సౌభాగ్యం, శాంతి ధర్మ సంకల్పం పొందే విధంగా ఆధ్యాత్మిక అనుభూతి ని పొందారు. భక్తులు, మహిళలు, పురుషులు,సమూహాలుగా హాజరై దేవి నామస్మరణ తో ప్రశాంత వాతావరణన్ని నెలకొలిపారు. ఈ విధంగా మహా చండీ యాగం గ్రామానికి ఆధ్యాత్మిక ను ప్రసారించింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో సర్వజనిక్ దేవి కమిటీ, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

## బతుకమ్మ ఘాట్ వద్ద పోల్స్ హైమాస్ట్ లైట్

**చీకటిని వెలుగులతో నింపిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 28 (ప్రజాజ్యోతి)
ఎమ్మెల్యే ఆదేశంతో బతుకమ్మ ఘాటు వద్ద పోల్స్ హైమస్ లైట్ ఏర్పాటు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం కుర్దుల్ పేట్ గ్రామంలో గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశంతో కరెంట్ స్తంభాలు హైమస్ లైట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం కరెంట్ స్తంభాలను వేసి హైమాస్ లైట్లు ఫిట్టింగ్ చేసి ప్రారంభించిన సిరికొండ విద్యుత్ ఏఈ చంద్రశేఖర్ కు దీని ఖర్చుకు సహకరించిన ప్రభాకర్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అడుగగానే చీకటిని వెలుగులతో నింపిన ఎమ్మెల్యే భూపతి రెడ్డికి గ్రామ ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తుంపల్లి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా భగత్ సింగ్ జయంతి

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 28
ఇందల్వాయి మండలం కేంద్రంలో  ఇందల్వాయి గ్రామంలో బిజెపి యువకులు గ్రామ యువత ఆధ్వర్యంలో దేశభక్తుడు భగత్ సింగ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు మెండే అశోక్, సీనియర్ నాయకులు గోపి  మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ ముష్కరులను ఎదిరించి, తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ త్యాగాన్ని నేటి విద్యార్థి లోకం తప్పక ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందల్వాయి మండల కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని,భగత్ సింగ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. భగత్ సింగ్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలని మండల చౌరస్తా ఆవరణలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలోబీజేపీ సీనియర్ నాయకులు లోకాని గోపి, మండల ఉపాధ్యక్షుడు




మేడే అశోక్. బుట్టి ప్రసాద్,గంగిరెడ్డి రవి, అరుణ్, సందీప్. రాకేష్, ప్రణయ్. అశోక్. సతీష్, లడ్డు, చందు. తదితరులు  పాల్గొన్నారు.